# నామని సుజనాదేవి కథలు

## మనోవీచిక



నామని సుజనాదేవి

# నామని సుజనాదేవి కథలు
## మనోవీచిక

**నామని సుజనాదేవి**
M.A. (Eng. & Tel), B.Ed., LLB; M.Sc (Psy), F.I.I.I.

శ్రీలేఖ సాహితి
*స్థాపితం: 1977* ***(సాహిత్య సాంస్కృతిక సంస్థ)*** *రి.నెం. 2337/89*
ఇం.నెం. 14-5/2, మండల కార్యాలయం ఎదురుగా,
హసన్‌పర్తి, వరంగల్లు - 506371

**NAMANI SUJANADEVI KATHALU** (MANOVEECHIKA)
by
**NAMANI SUJANA DEVI,** WARANGAL

First Edition :
November 2012

No. of Copies : 1000

Srilekha Sahithi Publication No. 92

© Author

Price : Rs. 160/-

*For Copies:*

**K. SHASHANK**
H.No. 1-1-484, Chaitanyapuri Colony,
Post: NIT (REC)
Warangal - 506 004.

**SRILEKHA SAHITHI**
H.No. 14-5/2, Opp: MRO Office,
Hasanparthy - 506 004.
Warangal.

**VISHALANDHRA PUBLISHING HOUSE**
**Hyderabad and its Branches**

***Printed at***
**DEEPTIPRINTERS**
Hanumakonda.

# కథాక్రమము


| | | | |
|---|---|---|---|
| 1. | అర్ధనారీశ్వరం | ..... | 1 |
| 2. | ఈతరం | ..... | 7 |
| 3. | తప్పెవరిది? | ..... | 13 |
| 4. | భేషజాలు | ..... | 18 |
| 5. | అందం | ..... | 24 |
| 6. | లేడీబాస్ | ..... | 30 |
| 7. | అసలు రహస్యం | ..... | 37 |
| 8. | లిఫ్ట్ | ..... | 44 |
| 9. | పొరుగింటి పుల్లకూర | ..... | 46 |
| 10. | సౌందర్యం | ..... | 52 |
| 11. | మురళీరవం | ..... | 54 |
| 12. | అబద్ధం | ..... | 60 |
| 13. | జ్ఞానోదయం | ..... | 62 |
| 14. | నేనూ ఉద్యోగం చేస్తా | ..... | 68 |
| 15. | మమకారానికి అటూ ఇటూ | ..... | 71 |
| 16. | అపరిచిత | ..... | 75 |
| 17. | అనుభవం | ..... | 84 |
| 18. | అమ్మదొంగా! (అందం) | ..... | 86 |
| 19. | నాన్నపుట్టిన రోజు | ..... | 93 |
| 20. | పడమటి సంధ్యారాగం | ..... | 99 |
| 21. | అవసరం | ..... | 108 |
| 22. | నిర్ణయం | ..... | 114 |
| 23. | పరిష్కారం | ..... | 120 |
| 24. | కొడుకు నేర్పిన పాఠం | ..... | 123 |
| 25 | తదనంతరం | ..... | 128 |

# అర్ధనారీశ్వరం

సాయంకాలం నీరెండ కోనేటి నీటిపై పడి మెరుస్తూ, వింత అందాన్ని సంతరించుకుంది. కోవెలలో జేగంటల చప్పుడు, మైకులో నుండి వినబడుతున్న వేదమంత్రాలు గాలిలో కలిసి, వాతావరణం ఒక విధమైన పవిత్రతను ఆపాదించుకుంది. శనివారం సాయంత్రం కావటం వల్లనేమో చాలా మంది భక్తులతో కళకళలాడుతోంది కోవెల ప్రాంగణం.

అంత ప్రశాంత వాతావరణంలో కూడా కుదురుగా ఉండక, అలజడిగా ఉన్న మనసుని తిట్టుకుంది గౌరి. చుట్టూఉన్న వాళ్లంతా దరిదాపుగా అంతా పిల్లాపాపలతో సకుటుంబంగా వచ్చినవారే! కొంతమంది స్నేహితులతో వచ్చి ఉంటారు. ఇంత విశాల ప్రపంచంలో తానొక్కతే 'ఒంటరిని' అన్న భావన కలిగిందామెలో.. వెంటనే  భర్త గుర్తొచ్చాడు. ఎంత ప్రేమగా చూసుకుంటాడు. ఎంత అప్యాయత పంచుతాడు తాను ఒంటరెలా అవుతుంది? అయితే మాత్రం ఇపుడు ఆ అర్ధభాగాన్ని తననుండి మరొకరు లాక్కోవడం లేదూ..! ఈ విషయాన్ని ఎంత బుజ్జగించినా మనస్సు సర్దుకోలేకపోతోంది. ఆ విషయం తల్చుకుంటేనే కళ్ళనుండి నీళ్ళు ధారాపాతంగా కారిపోతున్నాయి. అంతగా ఎవర్నీ ఆకర్షించని ఒక చివర కూర్చొని, కొంగును చేయితో చెక్కిట చేర్చినందున, ఒకవేళ ఎవరైనా చూసినా ఆమె ముఖంలోని భావాలు కనబడవు. ఎవరి ఆనందంలో వారున్నారు.

భర్త శశిధర్, ఆఫీసునుండి ఏ రాత్రో వస్తారు కనుక, మనసు బాలేక, ప్రశాంతత కోసం అలా కోవెల వరకెళ్ళి వస్తానని అత్తయ్యతో చెప్పి వచ్చింది. రానయితే వచ్చింది కానీ, ఇంటికి వెళ్ళ బుద్ది కావట్లేదు. ఆనాడు తనను పెళ్ళికూతురును చేసి, గౌరీ పూజ చేయించాక, తన స్నేహితురాళ్ళు అన్న మాటలన్నీ ఆమె కళ్ళ ముందు సినిమా రీళ్లలా కదిలాయి.

'అంత భక్తిగా చేశావు గౌరిపూజ... ఏమనికోరుకున్నావే? ఆల్రెడీ అందమైన మొగుడొస్తున్నాడుగా...!' అంది రమణీ సరదాగా.

"ఏ పూజైనా అది భక్తిగానే చేస్తుంది. అయినా పెళ్ళికి ముందు గౌరీపూజనే ఎందుకు చేస్తారంటావు? ఏ లక్ష్మి పూజో చేయొచ్చుగా కుతూహలంగా అడిగింది శిరీష.

'ఎందుకంటే 'గౌరీదేవి అంటే పార్వతి కదా! పూర్వజన్మలో సతీదేవిగా అవతారం చాలించినా, మళ్ళీ పుట్టి తపస్సు చేసి మరీ శివుణ్ణే పతిగా తెచ్చుకున్నందుకు, జన్మజన్మలకు అతనే భర్తగా రావాలనేమో.....!' నవ్వుతూ అంది మానస.

'వామ్మో! కొంచెం మసాలా ఎక్కువైనట్లుందే! ఒక్క జన్మకే కాక ప్రతిజన్మకీ సేమ్‌టేస్టా... ? ఐ డోంట్‌వాంట్ ఇట్...!' కామెంట్ చేసింది కొంటెగా ప్రణవి.

'ఏమ్మా.... రమణీ! తమరేం అనరా? అయినా దేవుడి గురించి అలా అనకూడదు. కాని నిజంగానే గౌరిపూజే ఎందుకు చేస్తారు?'

'నేనింకా గౌరిపూజ చేయలేదు కాబట్టి...అది చేసాక చెబుతాను....' తప్పించుకుంటూ అల్లరిగా అంది రమణి.

'ఆహా....! ఏం డైలాగే.....! సరే అలా అయితే ఇపుడు గౌరీ పూజ చేసింది కాబట్టి, మన గౌరే చెబుతుంది.... పైగా పేరు కూడా ఆ గౌరీదేవి పేరే పెట్టుకుంది కదా....!'

అంతవరకు తన చేతికి ఇంకా అలంకరణతో మెరుగులు దిద్దుతూ అల్లరి చేస్తున్న స్నేహితురాళ్ళను చూసున్న గౌరీ చిరునవ్వు నవ్వింది గానీ, మాట్లాడలేదు. 'గౌరీ చెప్పాల్సిందే....' అంటూ అంతా పట్టుబట్టడంతో, అంతా ఏడిపిస్తారనీ తెలిసినా చెప్పక తప్పింది కాదు గౌరీకి.

'పెళ్ళికి ముందు గౌరీపూజ ఎందుకు చేయిస్తారంటే.... కేవలం 'గౌరీ' అంటే పార్వతీదేవి మాత్రమే పరమేశ్వరునిలో అర్ధభాగాన్ని సంపాదించి అర్ధనారీశ్వర రూపాన్ని పొందింది. ఏ స్త్రీ అయినా జీవితంలో కోరుకునేది భర్తలోలీనమై సగభాగమై ఉండాలనే కదా!' అంది నునుసిగ్గుతో.....

'వావ్ ! వండర్‌ఫుల్! నిజంగా నిన్ను చేసుకోబోయేవాడు అదృష్టవంతుడే,,'

'చూసావా? అప్పుడే సగభాగం కాకముందే, అర్ధనారీశ్వరుడంటూ ఎలా అంటుందో... ఏంటే రేపొక వేళ అతను వేరొకరి వలలో పడితే ...?'

'పడితే ఇక ఆ వివాహానికి అర్థం ఉండదు. భర్తను మరొకరితో పంచుకోవటమంత దౌర్భాగ్యం మరొకటి ఉండదు. అపుడు ఆ స్త్రీ జీవచ్ఛవం తప్పితే... జీవం ఉండదు. ...' అంది కోపంగా గౌరి.

'అమ్మా...!' బాధతో కూడిన పిలుపుకు ఉలిక్కిపడి ఈ లోకంలోకొచ్చింది గౌరి. తనకు కొంచం దూరంలో పరుగెత్తుకొస్తూ, పడినట్టున్నాడు చిన్నపిల్లాడు.

'అమ్మా...' అంటూ ఏడుస్తున్నాడు. చటుక్కున వెళ్ళి లేవనెత్తింది. చక్కగా ఉన్నాడా అబ్బాయి.

ఈలోగా దూరంగా ఉన్న వాళ్ళమ్మ పరుగెత్తుకుంటూ వచ్చి, అబ్బాయిని తీసుకుంటూ 'థాంక్సండీ...' అని చెప్పి లాలిస్తు, అతడు పడ్డ చోటుని కొట్టినట్లుగా చేస్తూ, అతనికి దెబ్బతగిలిన చోట ముద్దుపెట్టుకుంది. ఆ దృశ్యం ఎంతో అపురూపంగా అనిపించింది గౌరికి. తనకి ఈ జన్మకి ఆ అదృష్టం ఉందా..?తాను ఇలా గొడ్రాలిగానే మిగిలిపోతుందా? ఎంత ధనముండి ఏం లాభం? అలా 'అమ్మా...' అనే పిలుపు పిలిపించుకోలేనపుడు.. ఆ పిలుపెంత మధురం... ఈజన్మలో అదివినే యోగ్యత తనకులేదా....?

పిల్లలు పుట్టలేదని భర్తకు మరోపెళ్ళి చేయడానికి సన్నాహాలు చేస్తోంది అత్తయ్య. ఆవిడా ఆడదే... అయినా వంశాంకురం లేకపోవటాన్ని జీర్ణించుకోలేకపోతుంది. గుళ్ళు, గోపురాలు, ఆస్పత్రులు అన్నీ అయిపోయాయి. చివరికి టెస్ట్‌ట్యూబ్ బేబీ కోసం కూడా లక్షలు ఖర్చుపెట్టి, నెలల తరబడి ఒళ్ళు హూనం చేసుకుని ఆస్పత్రుల చుట్టూ తిరిగింది. సక్సెస్ కాలేదు కానీ, ఆ హార్మోన్‌లకు ఆరోగ్యం పాడయ్యింది. ఇక చివరి ప్రయత్నం మరో పెళ్ళే...! కానీ ఈవిషయం తనకే  మింగుడు పడడం లేదు. చూస్తూ చూస్తూ తనలోని సగభాగాన్ని మరొకరికి ఎలా ధారాదత్తం చేయగలదు? కనీసం ఆ ఆలోచనే భరించలేకపోతోంది. అది జరిగిననాడు తన బొందిలో ప్రాణం ఉంటుందా? ఇదంతా ఒక బాధయితే, ఆయన మరోపెళ్ళికి ఒప్పుకోవటం లేదనీ, ఆయనని ఒప్పించే బాధ్యత తనపైనే పెట్టడంతో, ఆయన ముందు నవ్వుతూ మరోపెళ్ళికి ఒప్పించడానికి తాను పడే శ్రమ మరో ఎత్తు.

తన కన్నీళ్ళు, బాధలు ఆయనకు తెలియకుండా ఉండడానికి ఎంత కష్టపడాల్సి వస్తోంది...? చిట్టచివరికి నిన్న ఒప్పించగలిగింది.

'నీకు మనస్ఫూర్తిగా ఇష్టమేనా? ' అని ఆయన అడిగితే,

'ఇష్టమే! నాకు పిల్లలతో ఆడుకోవాలని ఉంది...' అంటూ అన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పి, చివరకు 'సరేననిపించింది అతనితో. అమ్మాయి కూడా అతని మేనత్త కూతురే శిరీష. చాలా వయస్సయిపోయినా, పేదవాళ్ళు కావటంతో పెళ్ళి చేయలేకపోయారు. వాళ్ళేంతో సంతోషంగా ఒప్పుకున్నారు. కానీ శిరీష మొహంలో అంత సంతోషం కనిపించలేదు. బహుశ తను అడ్డంగా ఉండడం ఆమెకిష్టం లేదేమో? లేక రెండో పెళ్ళనేమో? అయినా ఈ పెళ్ళి చేసాక తను మాత్రం బ్రతికి ఉంటుందా?

ఏదో పెళ్ళయేంతవరకే, అదయ్యాకా ఈ కట్టెలో జీవం నిలుస్తుందా? చుట్టూ చీకట్లు ముసురుకున్నాయి. తన మనసులాగానే.. అత్తయ్య కంగారు పడుతుందనుకొని లేచింది గౌరి.

పెళ్ళి సింపుల్‌గా జరగాలని ఎవరికి చెప్పలేదు. కేవలం గౌరి అత్త మామా, వారి కూతుళ్ళు, కొడుకులు, ఆ అమ్మాయి కుటుంబ సభ్యులు.. పెళ్ళి కోవెలలో జరిపించాలనుకున్నారు.

పెళ్ళి రోజు దగ్గర పడుతుండడంతో, పైకి మామూలుగా కన్పించడానికి ఎంతో ప్రయత్నం చేస్తుంది గౌరి. మనసు దేనిపైకీ పోకుండా, జీవితం మీద నిరాశ, నిస్పృహలు పేరుకుపోతుంటే, పైకి ఉత్సాహంగా ఉన్నట్లు ఉండడానికి ఎంతో కష్టపడాల్సి వస్తోంది గౌరికి.

పెళ్ళి జరిగే రోజు ఇంట్లో అందరూ పెళ్ళి జరిగే కోవెలకు వెళుతుంటే, శశిధర్ 'గౌరి తో కలిసి వస్తానంటూ' అందరినీ పంపించి వేశాడు.

'నేను వాళ్లతోనే వెళతాను... మీరు కొంచం అలంకరణ అదీ చేసుకుని తీరిగ్గా రండి...' అంటూ గౌరి ఎంత అన్నా వినలేదు శశిధర్. 'పెళ్ళికి భార్యతో వెళితే ఏం బావుంటుంది...? అన్నా వినలేదతను.

ఎక్కువ మాట్లాడితే ఎక్కడ అదిమిపెట్టిన దు:ఖం బయటపడుతుందోనని మౌనంగా అతని వెంట స్కూటర్ వెనకాల ఎక్కి కూర్చుంది. మండపంలో శిరీష పెళ్ళికూతురుగా ముస్తాబయిఉంది. చుట్టూ చాపలో ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితురాళ్ళు కూర్చుని ఉన్నారు.

శశిధర్ ఇపుడే వస్తానంటూ గుడివెనకకు వెళుతుంటే, ప్రదక్షిణం చేసి వస్తాడనుకొని, 'చివరిసారి కనీసం రమ్మనలేదు' అనుకుంటూ అత్తయ్య వాళ్ళు ఉన్న వైపు వెళ్ళి చాపపై కూర్చుంది. అందరి చూపులు తననే ప్రత్యేకంగా చూస్తున్నట్లు, గుచ్చుకుంటున్నట్లు అనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంది గౌరికి.

ఇంతలో శశిధర్ గుడివెనక నుండి పెళ్ళికుమారుని అలంకరణలో ఉన్న మరో యువకునితో కలిసి వచ్చాడు. అంతా అయోమయంగా చూస్తుంటే.. శశిధర్ గొంతు సవరించుకుని,

'అంతా నన్ను క్షమించాలి. ఇతని పేరు శంకర్. ఇతను ప్రస్తుతం బ్యాంక్‌లో పనిచేస్తున్నాడు. ఇతను, శిరీష ప్రేమించుకున్నారు. ఆ అబ్బాయి వేరే కులం వాడని

ఇంట్లో ఒప్పుకోవడం లేదని, శిరీష నాతో చెబితే ఆమెకు వాళ్ళ పెళ్ళి జరిపిస్తానని మాట ఇచ్చాను. నిజానికి వారు ఒప్పుకోవడం లేదనీ, కలసి ఆత్మహత్య చేసుకుందామనుకుని మాట్లాడుకుంటుంటే నేను అనుకోకుండా ఆ ప్రదేశానికి రావడంతో వినడం జరిగింది. విషయం తెలుసుకున్నాను. అందుకే నేను పెళ్ళికి ఒప్పుకున్నట్లు నటించాను.

నాకు పిల్లలు పుట్టకపోతే మరో పెళ్ళి చేస్తారా? ఒక వేళ లోపం నాలోనే ఉంటే, గౌరికి పిల్లలు పుట్టడం కోసం మరోపెళ్ళి చేసేవారా? ఏమీ మాట్లాడడం లేదేంటమ్మా...? ఎందుకంటే మీ దగ్గర సమాధానం లేదు. ఆడవాళ్ళకయితే ఒక న్యాయం.... మగవాళ్ళకయితే మరో న్యాయమా? ఇష్టమైన మనువైతే ఆ జంట ఆనందంగా, ఆరోగ్యంగా, అన్యోన్యంగా మనుగడ సాగిస్తుంది. మనసులేని మనువైతే జీవితాంతం నిస్సారంగా, నిరుత్సాహంగా, కష్టాలతో, కన్నీళ్ళతో సంసారం సాగుతుంది. ఇష్టమైన ఆ పెళ్ళి చేయడానికి మీకు కులం, మతం అడ్డొచ్చింది. ఎందుకు కులం, మతం అంటూ జంటలను విడదీస్తారు...? మనందరిలో ఉన్న రక్తం ఒకటి కాదా? వారి ఒంట్లో రక్తం రంగు, మన ఒంట్లోని రక్తం రంగు వేరువేరుగా ఉన్నాయా? ఒక్కక్షణం ఆగాడు.

"వారు తినే అన్నమే మనమూ తింటున్నాం కదా! మనలాగే రెండు కాళ్ళు, రెండు చేతులే ఉన్నాయి కదా! ఈ బయటి వేషధారణలు, కులాలు, మతాలు మనం కల్పించుకున్నవే! మనం ఎలా చిన్నప్పటి నుండి నేర్పితే, పిల్లలు అలాగే పెరుగుతారు. ఎవరైనా సంపాదించేది, జీవితం సాగించేది, వారివారి పిల్లల జీవితాలు సంతోషంగా సాగడానికే కదా... అటువంటపుడు పిల్లల ఆనందం కాక మీకేం కావాలి? ఒక్కసారి ఆలోచించండి. ఇదంతా మీకు చెప్పకున్నా వారిద్దరు మేజర్లే కాబట్టి వాళ్ళే పెళ్ళి చేసుకోగలరు. కాని పెద్దల అంగీకారం ఆశీర్వాదం కావాలనుకున్నారు. కాబట్టే, నిర్ణయాన్ని మీ పెద్దమనసులకే వదిలేయదలుచుకున్నాను. మీలాగే మీ మనసులూ పెద్దవని నిరూపించుకుంటారో, సంకుచిత మైనవని చాటుకుంటారో, వ్యతిరేకించి వారి మరణానికి బాధ్యులవుతారో మీ ఇష్టం....

ఇకపోతే నేను నా అర్ధాంగి 'గౌరి'ని తప్పితే ఎవరినయినా కలలో కూడా భార్యగా ఊహించుకోలేను. నిన్ననే ఒక పసివాడిని పెంచుకోవడానికి అనాథశరణాలయం వారితో మాట్లాడాను. ప్రపంచంలో ఎంతో మంది తల్లిదండ్రుల ప్రేమకు నోచుకోని అనాథలుండగా, పిల్లల కోసం మరో పెళ్ళి చేసుకోవడమంత

అవివేకం మరొకటి లేదు. అందుకే కనీసం ఇలాగయినా ఒక పసివాడికి తల్లిదండ్రుల ప్రేమను అందించి, సమాజాభివృద్ధిలో నా వంతు కర్తవ్యం నేను నెరవేర్చగలిగే అవకాశం ఇచ్చినందుకు ఆ భగవంతుడికి సర్వదాకృతజ్ఞున్ని.

అలాగే మీకన్నా చిన్నవాడినైనా, ధైర్యం చేసి ఈ పెళ్ళి చేయించడానికి ముందుకు వచ్చినందుకు, నన్ను క్షమించమని పెద్దలందరినీ మనసారా వేడుకుంటున్నాను. అన్నట్లు ఈ విషయం ఇప్పటి వరకు గౌరికి కూడా తెలియదు. నా ప్రవర్తన మిమ్మల్ని నొప్పిస్తే క్షంతవ్యుణ్ణి....' అంటూ గంభీరంగా శశిధర్ ముగించగానే శిలాప్రతిమల్లా నిలబడిన అందరిలో చలనం వచ్చింది.

భయంభయంగా చూస్తున్న శిరీష, ఆప్యాయంగా అక్కున చేర్చుకుంటున్న తల్లిదండ్రులను చూసి, విషయం అర్థమై, సిగ్గుల మొగ్గై...

'క్షమించండి నాన్నా...!' అంటూ తల్లిదండ్రుల కాళ్ళపై పడింది.

'మేము కాదు క్షమించాల్సింది.... అత్తయ్య మామయ్యలు....' అనగానే శశిధర్ తల్లిదండ్రుల కాళ్ళపై పడుతుంటే, 'దీర్ఘసుమంగళీ భవ' అనబోయి ఆశీర్వదిస్తూ , 'ఆ మూడు ముళ్ళు పడనీవే... జంటగా దీవెనలందుకుందువు గాని... ' అన్నారు. నవ్వుతూ పెద్దరికాన్ని నిలబెట్టుకుంటూ....

నిరాడంబరంగా అదే ముహూర్తానికి పెళ్ళి జరిగిపోయింది శిరీష శంకర్‌లకి... విందు భోజనం కాగానే గౌరిని బయల్దేరతీశాడు శశిధర్.

నాతో చెప్పకుండా ఎంత నాటకమాడారు? ఎలా తెలుపుకోను మీకు నా కృతజ్ఞతలు...' అంటూ మురిపెంగా ,అపురూపంగా చూస్తున్న ఆమెతో...

'నీతో ఇన్నేళ్ళు కాపురం చేసినవాడిని.. నీ బాధ నానుండి దాచేద్దామను కున్నావా? నన్ను నువ్వర్థం చేసుకున్నదిదేనా...? అన్నాడు శశిధర్.

మరో రెండు గంటలలో అనాథాశ్రమంలో 'దత్తత తీసుకునే కార్యక్రమం ముగియగానే, కోవెలలో అర్చన చేయించి గర్వంగా ఇంట్లోకడుగుపెట్టింది గౌరి. తన కలలను నెరవేర్చిన ఆ భగవంతుడికి శతకోటి సహస్ర నమస్కారములర్పిస్తూ ఒళ్ళోని బాబుని అపురూపంగా హత్తుకుంటూ....

*ముంబయివన్ - పక్షపత్రిక - 01-15, జులై, 2011*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2018**

* * *